క్లుప్తంగా

క్షేత్రస్థాయిలో పనిచేయండి



మాట్లాడుతున్న కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి

సీతమ్మధార: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి అన్నారు. 24వ వార్డు కార్యాలయంలో బుధవారం 136, 123, 124 సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, మండల ఇన్‌చార్జులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మన భవిష్యత్తు బంగారు బాటల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోరారు.


ప్రజల్లోకి విస్తృతంగా పథకాలు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సారిపల్లి గోవింద్

సీతంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని జీవీఎంసీ 25వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపల్లి గోవింద్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఈ నెల 7 నుంచి 20 వరకు వార్డులో గడప గడపకూ తీసుకెళ్లాలన్నారు. దీనికి సంబంధించిన పోస్టర్లను బుధవారం 131, 133, 134 సచివాలయాల్లో ఆవిష్కరించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

వాకర్స్ క్లబ్ సభ్యులకు గుర్తింపు కార్డులు



మోడల్ గుర్తింపు కార్డు

మురళీనగర్: వాకర్స్ ఇంటర్నేషనల్ పరిధిలోని వాకర్స్ క్లబ్ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వాకర్స్ డిస్ట్రిక్ట్-101 గవర్నర్ ఉప్పలపాటి శుభ తెలిపారు. వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఎస్పీ రవీంద్ర ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా క్లబ్ సభ్యులకు గుర్తింపు కార్డులు ఇస్తామన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ పరిధి 10 ఉమ్మడి జిల్లాల్లోని 1400 క్లబ్‌ల్లో సభ్యులుగా నమోదైన వారందరికీ గుర్తింపు కార్డులు అందిస్తామని చెప్పారు. ఈ కార్డులను బహుళ ప్రయోజనకరంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. వాకర్స్ క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు వారి పరిధిలోని సభ్యుల వివరాలను నిర్దేశించిన దరఖాస్తులో ఫొటోతో సహా వివరాలు నింపి పంపించాలని సూచించారు. కార్డు పొందేందుకు కనీస రుసుం రూ.50గా నిర్ణయించామన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ లోగోతో ముద్రించే ఈ గుర్తింపు కార్డులో సభ్యులకు సంబంధించిన ముఖ్యమైన వివరాలు ఉంటాయని చెప్పారు.

కవులు.. సమాజ నిర్దేశకులు

సీతంపేట: సహృదయ సాహితి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రిజమ్ కళాశాలలో కవి సమ్మేళనం జరిగింది. సాహితీవేత్త వి.ఆర్.ఎస్.సోమయాజులు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ కవులు సమాజ మార్గనిర్దేశకులు, క్రాంతదర్శులు, మానవతా మూర్తులని అభివర్ణించారు. కవుల కీర్తి వారి కావ్యాల ద్వారా తరతరాలకు నిలిచిపోతుందన్నారు. సభాధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ సహృదయ సాహితి కవులకు పుట్టినిల్లని, నాలుగు దశాబ్దాలుగా ఎందరో కవులు, రచయితలు తమ సంస్థ ద్వారా పరిచయమయ్యారని తెలిపారు. రచయిత కె.జి.వేణు సాహితీవేత్త కడియాల రామమోహనరావు గురించి పరి చయం చేస్తూ ప్రసంగించారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు, కవులు సిహెచ్.సినసూర్యనారాయణ, కుప్పిలు భీమేశ్వరరావు, సోమయాజులు, నాగుల శ్రీనివాసరావు, రామతాత, కొత్తూరు రమణ, చిన సూర్యనారాయణ పాల్గొన్నారు.

స్ఫూర్తిప్రదాత జగ్జీవన్ రామ్

- వైఎస్సార్‌సీపీ 'ఉత్తర' సమన్వయకర్త కె.కె.రాజు
- ఘనంగా బాబూజీ జయంతి వేడుకలు



అరుంధతి నగర్‌లో జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కె.కె.రాజు



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్‌కు నివాళి అర్పించి మాట్లాడుతున్న కె.కె.రాజు

సీతమ్మధార: దేశ ఉప ప్రధానిగా సేవలందించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు కొనియాడారు. బాబూజీ 116వ జయంతి వేడుకలు నియోజకవర్గంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కె.కె.రాజు నివాళులర్పించి మాట్లాడారు. సంఘ సంస్కర్త జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపా హనోకు, అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్స్ సారిపల్లి గోవింద్, బర్కత్ అలీ, కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, కంటిపాము కామేశ్వరి, వి.ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, కో-ఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు, పార్టీ వార్డు అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మి, జి.వి.రమణి, గుజ్జు వెంకటరెడ్డి, నీలి రవి, పైడి రమణ, డి.శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలో..

గురుద్వారా దరి ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి సంస్థ డైరెక్టర్లు డి.చంద్రం, సూర్యప్రతాప్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్లు ఎ.రవికుమార్, బి.రామచంద్రప్రసాద్, ఎం.రామకృష్ణ, ఎం.రవీంద్ర, జీఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

బాబూజీ స్మరణ అందరి బాధ్యత

సీతంపేట: జీవీఎంసీ 25వ వార్డు సీతంపేట హరిజన వీధిలో గాంధీ హరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబూజీ విగ్రహానికి ముఖ్య అతిథి సింహాచలం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యుడు సంపంగి శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పేద మహిళలకు ఆయన చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా వివిధ హోదాల్లో దేశానికి సేవలందించిన మహనీయుడి జగ్జీవన్ రామ్‌ను స్మరించుకోవడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. సంఘ అధ్యక్షుడు జోరీగల గణేష్, స్థానిక నాయకులు మువ్వల పోలారావు, పెద్దా రమణ, జోరీగల కనకరాజు, గుమ్మడి గోపి, సమ్మెట్ల వెంకటేష్, పెద్దాడ రాజు తదితరులు పాల్గొన్నారు.

దళితుల ఆశాజ్యోతి

కంచరపాలెం: దళితుల అభ్యున్నతికి బాబూ జగ్జీవన్ రామ్ చేసిన కృషి అభినందనీయమని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు అన్నారు. 47వ వార్డు పెదకొత్తూరు, కప్పరాడ-2, జగ్జీవన్ రామ్‌నగర్, కొండవాలు ప్రాంతాల్లో కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి ఆధ్వర్యంలో బాబూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా అరుంధతి నగర్‌లో జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌ల నూతన విగ్రహాలను కె.కె.రాజు ప్రారంభించారు. అనంతరం కప్పరాడ కూడలిలోని వీరాంజనేయ ఆటో స్టాండ్‌లో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. గురువోజీ, ఎస్.అప్పారావు, సునీల్, వసంతల అప్పారావు, సుకుమార్, విజయ్, నరసింగ్, చందు, గోవింద్, రాఘవులు, కృపా, కనకరాజు, లక్ష్మణరావు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



హరిజన వీధిలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సంపంగి శ్రీనివాసరావు

46వ వార్డులో..

కస్తూరినగర్ కమ్యూనిటీ హాల్‌లో అంబేడ్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జగ్జీవన్ రామ్ విగ్రహానికి ముఖ్య అతిథి జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈశ్వరరావు, కె.లావణ్య, రమణ, దుర్గాభవాని, శ్రీను, నారాయణరెడ్డి, అప్పలరెడ్డి, వరలక్ష్మి, విజయలక్ష్మి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



కస్తూరినగర్‌లో బాబూజీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్



ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న సంస్థ డైరెక్టర్లు చంద్రం, సూర్యప్రతాప్



జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ

51వ వార్డులో..

మద్రిపాలెం: జీవీఎంసీ 51వ వార్డు కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ నివాళి అర్పించి ఆయన సేవలను కొనియాడారు. బి.తిరుమల రావు, శ్యామ్, వరలక్ష్మి, ధర్మవతి, నూకరాజు, రమణ, రాణి, గణేష్, బాబూరావు, కాంతారావు, మోహన్, అప్పారావు, వెంకటరావు, సాయి, చంద్రశేఖర్, సుధాకర్, సాంబ పాల్గొన్నారు.

బక్రీద్ నాటికి ముస్లింలకు ఈద్గా స్థలం

మద్రిపాలెం: బక్రీద్ పండగ నాటికి ముస్లింలకు ఈద్గా స్థలం కేటాయించేలా కృషి చేస్తామని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు హామీ ఇచ్చారు. మద్రిపాలెం బీఆర్‌టీఎస్ మెయిన్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ముస్లిం బరియల్ గ్రౌండ్(ఖబ్రస్థాన్) రక్షణ గోడ నిర్మాణానికి బుధవారం 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షలతో ఈ శ్మశానవాటికను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మద్రిపాలెం బీఆర్‌టీఎస్ రహదారి నిర్మాణ సమయంలో ముస్లింలు ఈద్గా స్థలం కోల్పోయారని, ఈ విషయమై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి విశాఖ పర్యటన సమయంలో తీసుకెళ్లడంతో ప్రత్యామ్నాయ స్థలం కేటాయించారన్నారు. పండగ సమయంలో ముస్లింలు నడక మార్గాన వెళ్లి ఈద్గా స్థలం వద్ద నమాజ్‌లు చేస్తారని, సుదూర ప్రాంతానికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ విషయాన్ని స్థానిక ముస్లిం పెద్దలు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఇప్పటికే ముస్లింలకు సమీప ప్రాంతంలో ఉన్న ఆర్ అండ్ బీ స్థలంలో ఈద్గా కోసం కేటాయించాలని కోరుతూ సీఎంకు వినతిపత్రం అందజేశామన్నారు. త్వరలో ఈ విషయమై ముస్లిం పెద్దలతో కలిసి వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డిని కలుస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ 53వ వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, మైనారిటీ విభాగం జోనల్ ఇన్‌చార్జి ఐ.హెచ్.ఫారూఖీ, అమర్ రెడ్డి, షేక్ బాబ్జి, రామలక్ష్మి, హనుమంతు, జ్ఞానేష్, రామారావు, పాత్రో, జయలక్ష్మి, మస్జీద్-ఈ-అల్ ఫతా, మస్జిద్-ఈ అల్ ఖదీర్ కమిటీ సభ్యులు, ఏఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



రక్షణ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కె.కె.రాజు, బర్కత్ అలీ

ప్రపంచ సాహితీ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



స్వరాజ్యం వెంకట రమణమ్మ

సీతంపేట: ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు నగరానికి చెందిన కొల్లూరు స్వరాజ్యం వెంకట రమణమ్మకు ఆహ్వానం అందింది. శ్రీశ్రీ కళావేదిక ఈ నెల 9, 10 తేదీల్లో తిరుపతిలో నిర్వహించనున్న ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని బాలబాట పిల్లల మాస పత్రిక సంపాదకురాలు రమణమ్మను ఆహ్వానించారు. ఈమేరకు శ్రీశ్రీ కళావేదిక నుంచి ఆహ్వానం అందినట్టు బుధవారం ఆమె తెలిపారు. కార్యక్రమంలో పాల్గొని కవితాగానం చేయనున్నట్టు చెప్పారు. తను రచించిన 'స్వరాజ్య స్వరాలు' లలిత సంగీత గీతాల పుస్తకాన్ని ఆ వేదికపై అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్టు పేర్కొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం



సంఘం ఆఫీస్ వద్ద పైప్‌లైన్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

సీతంపేట: కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ చొరవతో జీవీఎంసీ 43వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారమైంది. సంఘం ఆఫీస్ ప్రాంతంలో కొద్ది రోజులుగా పురుగులు, దుర్వాసనతో కూడిన తాగునీరు కుళాయిల్లో సరఫరా అవడంతో స్థానికులు ఇబ్బందులకు గురయ్యారు. వార్డు పర్యటనలో స్థానిక మహిళలు సమస్యను కార్పొరేటర్ ఉషశ్రీ దృష్టికి తీసుకొచ్చారు. ఆమె స్పందిస్తూ వాటర్ వర్క్స్ ఏఈకి ఫోన్‌లో సమస్య వివరించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ మేరకు సిబ్బంది మూడు రోజుల పాటు శ్రమించి కుళాయి పైపుల్లోకి మురుగునీరు ఎక్కడ చేరుతుందో గుర్తించారు. కన్నం పడిన పైపుల స్థానంలో కొత్తవి వేసి సమస్య పరిష్కరించారు. స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

రేపటి నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు'

సీతమ్మధార: ఈ నెల 7 నుంచి ప్రారంభం కానున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమ పోస్టర్‌ను బుధవారం బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నెడ్‌క్యాప్ చైర్మన్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఇంటింటికీ వెళ్లండి..

పార్టీ కార్యాలయంలో కె.కె.రాజు అధ్యక్షతన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మంచిని, ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. నియోజకవర్గంలో జరగాల్సిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరుపై సమీక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపా హనోకు, అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్స్ సారిపల్లి గోవింద్, బర్కత్ అలీ, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కె.కె.రాజు

కన్వీనర్లు, గృహసారథులకు అవగాహన

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 45వ వార్డు తాటిచెట్లపాలెంలోని 255 సచివాలయంలో బుధవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై కన్వీనర్లు, గృహసారథులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోకు మాట్లాడుతూ ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల లబ్ధి గురించి ప్రజలకు వివరిస్తూ, స్థానికంగా ఏమైనా సమస్యలు ఉంటే గుర్తించాలని తెలిపారు. అనంతరం 45వ వార్డు పరిధిలోని సచివాలయాలకు ఎంపికైన కన్వీనర్లు, గృహసారథులకు కార్యక్రమ కిట్లు అందజేశారు. వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు పైడి రమణ, నాయకులు హరిపట్నాయక్, సన్నీ, ఆదిలక్ష్మి, నానిబాబు, నేపాల్ శ్రీను, సన్యాసప్పలనాయుడు, రాజు యాదవ్, గణపతి, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.



కన్వీనర్లు, గృహసారథులకు కిట్లు అందజేస్తున్న కార్పొరేటర్ కంపా హనోకు, పైడి రమణ

వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు

మద్రిపాలెం: బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకుని స్పృహ సోషల్ రీసెర్చ్ ఫౌండేషన్, సింహాద్రి అప్పన్న ప్రచార సమాఖ్య సంయుక్తంగా వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బుధవారం బహుమతులు ప్రదానం చేసింది. ముఖ్య అతిథి ప్రొఫెసర్ టి.వి.కృష్ణమూర్తి సాంఘిక, సంక్షేమ హాస్టల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో జీవితాన్ని నిర్మించుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ఆర్.ప్రసాద్, ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.అబ్రహం, సింహాద్రి అప్పన్న ప్రచార సమైఖ్య కార్యదర్శి సనపల నారాయణస్వామి, వారణాసి రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఫౌండేషన్, సమాఖ్యల సభ్యులు

బీవీపీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శ్యామ్ శర్మ

సీతంపేట: భారత్ వికాస్ పరిషత్(బీవీపీ) జిల్లా, రాష్ట్ర కార్యవర్గాల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో బుధవారం బీవీపీ జాతీయ స్థాయి కార్యదర్శి జనరల్ శ్యామ్ శర్మ ముఖ్య అతిథిగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ ప్రగతికి జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు సభ్యులంతా నిస్వార్థంగా కృషి చేయాలన్నారు. విద్యార్థులకు దేశభక్తి కలిగించడం కోసం కృషి చేస్తున్న ఏకైక సంస్థ బీవీపీగా పేర్కొన్నారు. అనంతరం పరిషత్ విశాఖపట్నం ప్రాంత శాఖ, విశాఖపట్నం శాఖ, విశాఖ నారీ శాఖ, అనకాపల్లి శాఖ కార్యవర్గాల ప్రమాణ స్వీకారం జరిగింది. కార్యక్రమంలో జాతీయ స్థాయి ప్రతినిధి రమేష్‌చంద్ జైన్, ప్రత్యేక ఆహ్వానితులు వంకాయల సన్యాసిరాజు, ఎం.వి.వి.సత్యనారాయణ, ఎం.వి.రాజశేఖర్, విశాఖ జిల్లా అధ్యక్షుడు పంపాన వెంకటేశ్వరరావు, కార్యదర్శి పి.భాస్కరరావు, కోశాధికారి జి.ఎస్.వి.మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్త కార్యవర్గం ఇదే..

భారత వికాస్ పరిషత్ విశాఖపట్నం ప్రాంత శాఖ అధ్యక్షుడిగా వంకాయల సన్యాసిరాజు, కార్యదర్శిగా జి.బి.వి.ఇ.సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా ఎస్.కృష్ణమూర్తి ప్రమాణ స్వీకారం చేశారు. విశాఖ శాఖ అధ్యక్షుడిగా పంపాన వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా పి.భాస్కరరావు, కోశాధికారిగా జి.ఎస్.వి.మాణిక్యాలరావు, నారీ శాఖ అధ్యక్షురాలిగా వంకాయల సాయినిర్మల, కార్యదర్శిగా ఎం.ఎస్.ఎల్.శైలజ, కోశాధికారిగా వి.భువన సుందరి, అనకాపల్లి శాఖ అధ్యక్షుడిగా ఎ.ఒ.రాము, కార్యదర్శిగా ఎస్.ఎ.బి.వర్మ, కోశాధికారిగా డి.శివరామ్ ప్రమాణం చేశారు.

తల్లిదండ్రుల తోడ్పాటుతోనే పిల్లల వికాసం





ఇంద్రజాల ప్రదర్శనలో హరీష్ పట్నాయక్, తిలకిస్తున్న విద్యార్థులు, వాకర్స్ క్లబ్ సభ్యులు

మురళీనగర్: పిల్లల్లో మానసిక వికాసానికి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఎ.లక్ష్మీరెడ్డి అన్నారు. మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు ఎం.శేషామణి అధ్యక్షతన మాధవధార మహిళా వాకర్స్ క్లబ్ సర్వసభ్య సమావేశం మురళీనగర్ వాకర్స్ పార్కులో బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు పరీక్షల నుంచి ఒత్తిడి లేకుండా వారికి మానసికోల్లాసానికి, విజ్ఞాన సముపార్జనకు ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొనేటట్లు చూడాలన్నారు. ఈ నెల పుట్టినరోజు జరుపుకుంటున్న మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి, జాలీవాకర్ ప్రకాష్, ఎస్.బుచ్చయ్య, మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.శేషామణి, సనపల పుష్పలత, కోశాధికారి సీహెచ్ లక్ష్మి, పూర్వ అధ్యక్షులు కె.మాధవి, డి.శిరీష, ఉపాధ్యక్షులు సీహెచ్ వరలక్ష్మి, లీలానాయుడు, లలితారెడ్డి, వి.ప్రమీల , వివిధ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అలరించిన ఇంద్రజాల ప్రదర్శన

విద్యార్థుల మానసిక వికాసం, విజ్ఞానం, వినోదం కోసం ఏర్పాటు చేసిన ఇంద్రజాల ప్రదర్శన విశేషంగా అలరించింది. ఇంద్రజాలికుడు ఆర్.హరీష్ పట్నాయక్ ప్రదర్శించిన వెంట్రిలాక్విజం ఆకట్టుకుంది. పిల్లలతో విజ్ఞానం పెంపొందించే ఆటలు ఆడించారు. కార్యక్రమంలో బాలభాను, మురళీ మాధవ, జీవీఎంసీ పాఠశాలల విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జర్నలిస్ట్ చిన్న కుటుంబానికి ఆర్థిక సాయం

- పరామర్శించిన మంత్రి అమర్‌నాథ్

కంచరపాలెం: ఇటీవల మృతిచెందిన మెట్రో టీవీ వీడియో జర్నలిస్ట్ బోనుల చిన్న కుటుంబాన్ని బుధవారం సాయంత్రం రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పరామర్శించారు. ముందుగా చిన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం చిన్న భార్య ప్రియ, కుమారుడు హర్షిత్‌రామ్, తల్లి లక్ష్మమ్మతో మాట్లాడారు. చిన్న కుటుంబానికి వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు రూ.65 వేల ఆర్థిక సాయం అందించారు. అంతిమ యాత్ర, పెద్ద కర్మ రోజుల్లో ఆయన తన వంతు సాయం చేశారు. ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ విశాఖ అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావు.. మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు చిన్న కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరించారు. దీంతో మంత్రి అమర్‌నాథ్ తన వంతుగా రూ.50 వేల నగదును అందజేశారు. కష్టపడి పనిచేసే తత్వం కలిగిన చిన్నా.. చిన్న వయసులో దూరం కావడం విచారకరమని మంత్రి అన్నారు. ఆయన కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



చిన్నా కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్

ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి రథోత్సవం



ప్రత్యేక అలంకరణలో సుబ్రహ్మణ్య స్వామి



మాలధారులకు శూలాలు వేస్తున్న గురుస్వామి

కంచరపాలెం: ఊర్వశి జంక్షన్ రవీంద్రనగర్‌లోని సుబ్రహ్మణ్యస్వామి ఏకాంత ఆలయంలో చైత్రమాస బహుళ పూర్ణిమ మహోత్సవాలను పురస్కరించుకుని బుధవారం ఘనంగా రథోత్సవం నిర్వహించారు. శరవణ ట్రస్ట్ చైర్మన్, ఆలయ ధర్మకర్త దేవాలరాజు కృష్ణ ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య స్వామికి అష్టోత్తర, శత కలశాభిషేకం, సహస్రనామ విభూది పుష్పాలతో అర్చనలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. సాయంత్రం ఊర్వశి జంక్షన్ నుంచి కంచరపాలెం మెట్టు కూడలి వరకు రథాన్ని ఊరేగించారు. స్వామి మాలధారులు శూలాలు ధరించి వేల్‌వేల్ మురుగన్ పేరుతో రథోత్సవంలో పాల్గొన్నారు.